# సిసిఏ రేట్లు

2010 వేతన సవరణ స్కేళ్ళలో జిఓ.ఎంఎస్.నం. 65 ఆర్థిక తేది. 09.03.2010 ప్రకారం రాష్ట్రంలోని వివిధ నగరాలలో పనిచేయు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నగర పరిహార భత్యం (సిసిఏ) వారి మూలవేతనాలను బట్టి దిగువ పట్టికలో చూపబడిన విధంగా చెల్లించబడుతుంది.

| Pay Range | | Greater Hyderabad Municipal Corporation (in Rupees) | Greater Visakhapatnam Municipal Corporation Vijayawada (in Rupees) | Other Municipal Coroporation (in Rupees) |
|---|---|---|---|---|
| Pay Up to | ₹ 8200/- | 200 | 120 | 100 |
| Pay above to | ₹ 8200/- | | | |
| Pay Up to | ₹ 13270/- | 300 | 160 | 120 |
| Pay above to | ₹ 13270/- | 350 | 220 | 130 |
| Pay Up to | ₹ 18030/- | | | |
| **Pay above to** | **₹ 18030/-** | **525** | **350** | **140** |

## 10వ తరగతి స్పాట్ రేట్లు

జిఓ.నం.14 విద్య తేది. 17.04.2010 ప్రకారం 10వ తరగతి స్పాట్ మార్చి 2010 నుండి దిగువ తెల్పిన విధంగా ఆయా విధులు నిర్వహించిన వారికి రెమ్యూనరేషన్ చెల్లించబడుతుంది.

| Sl. No. | Type of Functionary | Existing Unit Rate | Enhanced Unit Rate |
|---|---|---|---|
| 1 | District Educational Officer and Camp Officer | ₹ 250/- Per Day | ₹ 350/- Per Day |
| 2 | Deputy CampOfficer(StrongRoom) | ₹ 200/- Per Day | ₹ 300/- Per Day |
| 3 | Deputy CampOfficer(Administration) | ₹ 200/- Per Day | ₹ 300/- Per Day |
| 4 | Assistant Camp Officer | ₹ 180/- Per Day | ₹ 260/- Per Day |
| 5 | Chief Examiner | ₹ 160/- Per Day | ₹ 240/- Per Day |
| 6 | Assistant Examiner (Script Valuation) | ₹ 4/- Per Valued Script | ₹ 6/- Per Valued Script |
| 7 | Special Assistant | ₹ 100/- Per Day | ₹ 125/- Per Day |
| 8 | Clerical Asst.(Jr.Asst./Sr.Asst./Supdt) | ₹ 50/- Per Day | ₹ 80/- Per Day |
| 9 | Office Sub-ordinates/Contingent Empl | ₹ 30/- Per Day | ₹ 50/- Per Day |
| 10 | Paper Setter (SSC&Minor Exam) | ₹ 500/- Per Day | ₹ 800/- |
| 11 | Translator (SSC&Minor Exam) | ₹ 500/- Per Day | ₹ 700/- |
| 12 | Moderator (SSC&Minor Exam) | ₹ 500/- Per Day | ₹ 700/- |

# వృత్తి పన్ను

యాక్టు 22/ 1987 ప్రకారం ఉద్యోగులంతా వృత్తి పన్ను చెల్లించాలి. ఈ పన్ను ఉద్యోగికి వచ్చు మొత్తం జీతం (అలవెన్సులతో కలిపి) ఆదాయంగా పరిగణించి పన్ను మినహాయించాలి. జిఓ 82 రెవెన్యూ తేది.04.02.2013 ప్రకారం వృత్తిపన్ను రేట్లు దిగువ విధంగానున్నవి. రు. 15000 వరకు పన్ను లేదు, రు. 15001 నుండి 20,000 వరకు రు. 150, 20,000 పైన రు. 200లు పన్నుగా చెల్లించాలి. 40% అంగవైకల్యం గల ఉద్యోగులను వృత్తిపన్ను నుండి మినహాయించారు (జిఓ 1063 తేది. 02.08.2007).

# వైద్య ఖర్చులు - ప్రభుత్వ ఆర్థిక సహాయము
## (Medical Re-imbursement)

G.O.Ms.No : 74 H.F.N. (R) Dept Dt 15-3-2005లో నూతన విధానం ప్రకటించారు. ఈ జిఓ గతంలోని 1972 మెడికల్ రీయింబర్సుమెంటు రూల్స్‌కు సవరణగా ఇచ్చారు.

**ఈ సౌకర్యము వర్తించువారు :** 1) ప్రభుత్వ, స్థానిక ఉద్యోగులు, ఉపాధ్యాయులు, 2) గ్రామోద్యోగులు, సేవకులు, 3) ప్రభుత్వ, స్థానిక సంస్థలలోని కంటెంజన్సీ ఉద్యోగులు. అన్ని డిపార్టుమెంట్లలోని వర్క్ చార్జ్‌డ్ ఉద్యోగులు, 5) ప్రభుత్వ వైద్య సంస్థలలో పనిచేయు ఉద్యోగులు, చదువుచున్న విద్యార్థులు, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్లు, ఆగ్జిలరీ హెల్త్ వర్కర్లు మొ॥ వారు, 6) గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు, 7) రిటైరైన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, 8) శాసనసభ్యులు, 9) రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి పింఛను పొందుచున్న స్వాతంత్ర్య సమరయోధులు ఈ సౌకర్యము పైన పేర్కొన్న వారితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వర్తిస్తుంది. విధవ లేక విడాకులు పొంది తండ్రి సంరక్షణలో వున్న కుమార్తెలు, దత్తత తల్లిదండ్రులు కూడా కుటుంబ సభ్యులుగా పరిగణించ బడతారు. కుటుంబ పెన్షన్ పొందువారికి కూడా ఈ సౌకర్యం వర్తిస్తుంది. (జిఓ 87 ఎఫ్‌డబ్లు, తేది. 28.02.2004) అప్రెంటిస్ టీచర్లకు కూడ ఈ సౌకర్యం వర్తిస్తుంది.(మెమో నం. 9542 విద్య తేది. 17.11.08)

**నూతన అంశములు :** కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ వారు ఆమోదించిన కేంద్ర పథకములోని అన్ని అంశములు వీరికి వర్తిస్తాయి. స్కేలును బట్టి ఉద్యోగులను 3 కేటగిరిలుగ విభజిస్తారు. దానిని బట్టి ఇన్‌వార్డ్ వసతి కల్పిస్తారు.

1) రూ. 50,000లోపు ఖర్చును జిల్లా అధికారులే మంజూరు చేస్తారు. బిల్లులు జిల్లా మెడికల్ బోర్డు, జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్, బోధనాసుపత్రి సూపరిండెంట్ స్క్రూటినైజు చేయాలి., 2) ఖర్చు 50 వేలు దాటినచో డిపార్టుమెంటు అధికారి (డిఎస్ఇ)కి పంపాలి, 3) మహిళా ఉద్యోగినులకు ప్రసూతి మరియు ట్యూబెక్టమీలకు (ఇద్దరు బ్రతికి ఉన్న పిల్లల వరకు) ప్రభుత్వ ప్యాకేజి ప్రకారం సహాయం చెల్లిస్తారు, 4) నిమ్స్-హైదరాబాద్,స్విమ్స్-తిరుపతి అస్పత్రులలో అవుట్-పేషెంటు సౌకర్యం కల్పించారు, 5) ప్రైవేటు ఆస్పత్రులలో చికిత్సకు 20% నుంచి 10%నకు తగ్గించారు. 6) ఒక వ్యాధికి ఎన్నిసార్లయినా సహాయం పొందవచ్చు. అయితే స్పెషలిస్టు డాక్టరు అనుమతి కావాలి, 7) ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితులలో ప్రభుత్వ ఆమోదములేని ఆస్పత్రులలో చికిత్స పొందినా సహాయం చెల్లిస్తారు, 8) రాష్ట్ర ప్రభుత్వం సిజిహెచ్ఎస్ (కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీము) రూల్సు వర్తింపజేసింది.

**మాస్టర్ హెల్త్ చెకప్ :** 1) 40 సం॥ల నుండి రిటైర్ అయ్యే వరకు లేదా జీవిత కాలంలో 3సార్లు చెక్అప్ చేయించుకొనవచ్చును. ఒక సంవత్సరము గ్యాప్ ఉండాలి. సిజిహెచ్ఎస్ రేట్లు వర్తించుతాయి. రూ. 3,000/-ల సీలింగ్ విధించారు. 2) అనుమతించే పరీక్షలు 1 నుండి 10 వరకు ఉన్నాయి (జిఓ నం. 105ను పరిశీలించాలి).

**రీయింబర్స్‌మెంట్ మొత్తము :** జిఓ.ఎంఎస్.నం. 105 ప్రకారం సర్వీసులో ఉన్న వారికి రూ. 2 లక్షలకు మించకుండ చెల్లించుతారు. పదవీ విరమణ పొందినవారికి, వారిపై ఆధారపడిన వారికి మరియు ఫ్యామిలీ పెన్షన్ పొందువారికి కూడా రూ. 2 లక్షలు వర్తింప చేయబడినది (జిఓ నం. 397,తేది. 14.11.2008)

**దంత చికిత్స రీయింబర్స్‌మెంటు :** 1) జిఓ నం. 74లోని ఎనెగ్జర్ -2 రద్దు చేయబడినది, 2) దంత వైద్యమునకు సంబంధించి మొదట ప్రభుత్వ ఆస్పుత్రి, జిల్లా కేంద్ర ఆస్పుత్రి మరియు టీచింగ్ ఆస్పత్రిని సంప్రదించాలి. ఈ ఆస్పుత్రులలో సౌకర్యం లేనప్పుడు ప్రభుత్వ ఆస్పతి నుండి అనుమతి పొంంది ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకొనవచ్చును., 3) దంత చికిత్స సర్వీసు లేదా జీవిత కాలంలో 3 సార్లు చేయించుకొనవచ్చును, 4) ట్రాఫిక్‌లో యాక్సిడెంట్ జరిగిన కేసులో పై దవడకు సంబంధించిదైనప్పుడు మాత్రమే అనుమతించబడినది, 5) ఎలాంటి కేసులలోనైనా 10వేలకు రీయింబర్స్‌మెంటు మించరాదు. అత్యవసర పరిస్థితులలో సచివాలయ అనుమతితో రూ. 25,000/- వేలకు మించకుండ మంజూరు చేయవచ్చును,6) కాస్మొటిక్ డెంటల్ సర్జరీకి రీయింబర్స్‌మెంట్ లేదు.

**రీయింబర్సుమెంటుకు బిల్లు పంపు విధానం :** ఒరిజినల్ సెట్, రెండు అటెస్టెడ్ సెట్లు సంబంధిత అధికారుల ద్వారా డిపార్టుమెంటు హెడ్‌కు పంపాలి. 1. డిస్‌చార్జి సమ్మరి, 2. ఎమర్జన్సీ సర్టిఫికేటు (కంటి మరియు దంత సంబంధమైన వాటికి వర్తించదు), 3) ఎసెన్షియాలిటీ సర్టిఫికేటు, 4. ఎపెండిక్స్ -2 ఫారము, 5. ఉద్యోగిపై ఆధారపడిన వారి యొక్క డిక్లరేషన్‌ను (సంబంధిత అధికారితో ధృవీకరించాలి), 6) డబ్బు ప్రభుత్వము నుండి పొందలేదనే ధృవీకరణ పత్రము (డ్రాయింగ్, డిస్‌బర్సింగ్ అధికారులు ధృవీకరించాలి), 7) మెడికల్ బిల్లులు, 8) చెక్‌లిస్ట్, 9. హాస్పిటల్ జిఓ 10, పెన్షన్ పేమెంట్ ఆర్డర్, 11. అభ్యర్థి దరఖాస్తు.

**గుర్తింపుగల ఆసుపత్రుల జాబితాకు మెడికల్ బోర్డు వెబ్‌సైట్ పరిశీలించవచ్చు.**

# ఆదాయపు పన్ను

1. ఆదాయపు పన్ను లెక్కించుటకు జీతభత్యాలతోపాటు ఇతరత్రా ఆదాయములను కూడ పరిగణనలోనికి తీసుకొంటారు.
2. వేతనము, బోనసు, వేతన అడ్వాన్సులు, వేతన బకాయిలు, డిఎ, హెచ్ఆర్ఏ, సిసి,ఎటిఎ, పెన్షన్ ఇంటేరియమ్ రిలీఫ్, డిపాజిట్లు, ఎన్ఎస్‌సి బాండ్లపై వచ్చు వడ్డీ, సర్వీసులో నున్న వ్యక్తి సరెండరు చేసిన సంపాదిత సెలవు, ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంలో ప్రభుత్వం వాటా, జీతపు ఆదాయములుగా పరిగణించ బడతాయి.
3. వేతన ఆదాయం నుండి పొందిన ఇంటి అద్దెను క్రింది షరతులకు లోబడి మినహాయింపు లభించును. 1) వాస్తవముగా పొందిన ఇంటి అద్దె, 2) జీతమునకు 10% పైబడి చెల్లించిన ఇంటి అద్దె, 3) జీతంలో 40% పై మూడింటిలో ఏది తక్కువైతే దానికి మినహాయింపు లభించును. (సెక్షన్ 10).
4. 2005-06 ఆర్థిక సంవత్సరం నుండి స్టాండర్డు డిడక్షన్ రద్దు పరచబడినది.
5. వృత్తి పన్నుకు పూర్తి మినహాయింపు (సెక్షన్ 16) లభించును, కొన్ని నిధులకు, స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చిన విరాళాలు (సెక్షన్ 80జి) చెల్లింపు కొన్ని పరిమితులతో ఆధారితుల వైద్య ఖర్చు రూ. 50,000/-ల వరకు (సెక్షన్ 80డిడి), మెడికల్ ఇన్సూరెన్స్‌కి రూ. 15,000/-ల వరకు, పేరెంట్స్ సీనియర్ సిటిజన్స్ అయితే రూ. 20,000/-ల వరకు (సెక్షన్ 80డి), తీవ్రరోగాలకై చేసిన వైద్య ఖర్చుల నుండి రూ. 40,000/-ల వరకు (సెక్షన్ 80డి బి), వికలాంగ ఉద్యోగికి రూ. 50,000/-ల వరకు (సెక్షన్ యు). ఉద్యోగి భార్య/భర్త, పిల్లల ఉన్నత విద్యకి తీసుకున్న ఋణంపై వడ్డీకి (సెక్షన్ 80ఇ) మినహాయింపు ఇస్తారు.
6. 80C సెక్షన్ ప్రకారం ఉద్యోగి వివిధ పథకములలో మదుపు చేసిన సొమ్ము 1.5 లక్షల వరకు ఆదాయం నుండి మినహాయించుకొను వీలు కల్పించబడినది. ఈ సెక్షనులో ఉద్యోగికి ఎల్ఐసి ప్రీమియం, ప్రావిడెంట్‌ఫండు చందా, గ్రూప్ ఇన్స్యూరెన్స్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ VIII,ఇష్యూలో పెట్టుబడి, యూనిట్‌లింక్డ్ ఇన్స్యూరెన్సు ప్లాను, ప్రభుత్వ ఆమోదము పొందిన సెక్యూరిటీస్‌లో పెట్టుబడి, నివాస గృహం కొనుటకు / కట్టుకొనుటకు తీసుకొనిన లోను తిరిగి చెల్లింపు, ఇద్దరు పిల్లలకు వెచ్చించిన ట్యూషన్ ఫీజులు, పోస్టాఫీసు లేదా పబ్లిక్ సెక్టార్ / షెడ్యూల్ బ్యాంకులలో కనీసం 5 సం॥ ఫిక్స్‌డ్ చేసిన డిపాజిట్లు, సీనియర్ సిటిజన్ స్కీము అన్నింటిని కలిపి ఒక లక్షరూపాయల వరకు మదుపుకు మినహాయింపు లభించును.
7. ఈ ఆర్థిక సం॥లో సెక్షన్ 80సిసిజి ప్రకారం మదుపు సొమ్మును అదనంగా 50వేల వరకు రాజీవ్ గాంధీ ఈక్విటీ స్కీంలో మదుపు చేసి ఆదాయం నుండి 25వేల వరకు మినహాయింపు పొందవచ్చును.
8. పెన్షన్ ఫండ్ క్రింద జీవనసురక్ష పాలసీ ప్రీమియం రూ. 10,000/- పన్నుకు అర్హతగల ఆదాయం నుండి 80సిసిసి ద్వారా మినహాయింపు లభించును.
9. 01.01.2004 నుండి ప్రారంభించబడిన నూతన పెన్షన్ పథకమునకు జమకావించబడిన సొమ్మును 10% జీతమునకు మించకుండ మరియు ప్రభుత్వ కంట్రిబ్యూషన్‌కు జీతంలో 10% గరిష్ఠంగా మినహాయింపు సెక్షన్ 80సిసిడిలో లభించును. కాని సెక్షన్ 80సి, 80సిసిసి మరియు 80సిసిడి మొత్తము 1.5 లక్షలకు పరిమితి విధించబడింది.
10. పై మినహాయింపులు పోను వచ్చిన ఆదాయమునకు క్రింద తెలిపిన విధముగా పన్నును లెక్కకట్టాలి.

| క్ర.నం. | ఆదాయము | పన్ను (స్త్రీ, పురుషులందరికీ) |
|---|---|---|
| 1 | 2,50,000/- | లేదు |
| 2 | 2,50,001 - 5,00,000 | 10% (2,50,000 పైబడిన ఆదాయంపైన) |
| 3 | 5,00,001 - 10,00,000 | 25,000+20% (5,00,000 పైబడిన ఆదాయంపైన) |
| 4 | 10,00,000/- పైన | 1,25,000+30% (10,00,000 పైబడిన ఆదాయంపైన) |

పై విధముగా లెక్కిచబడిన పన్నుకు 3% ఎడ్యుకేషన్ సెస్‌ను కలపాలి, సర్‌చార్జి రద్దు చేయబడింది.

11. సీనియర్ సిటిజన్స్‌కు (60 సం॥ల ఆపైన వారికి) 3,00,000/-, 80 సం॥లు దాటిన వారికి 5,00,000/- ఆదాయం వరకు పన్ను నుంచి మినహాయింపు కలదు.
12. 2004-05 వార్షిక సంవత్సరం నుండి డ్రాయింగ్ అండ్ డిస్‌బర్సింగ్ అధికారులు త్రైమాసికంగా ఫామ్ 24ను ఆన్‌లైన్‌లో సమర్పించాలి.
13. ఆదాయం పన్ను రిటర్న్‌ను నిర్ణీత ఫారం (సహజ్)లో ఎసెస్‌మెంటు సంవత్సరం జూలై 31లోగా సంబంధిత ఆదాయం పన్ను అధికారికి దాఖలు చేయాలి. పాన్ యున్నవారు తప్పనిసరిగా దాఖలు చేయాలి. 5 లక్షల లోపు ఆదాయం గలవారు రిటర్న్ సమర్పించాల్సినవసరం లేదు. పన్ను చెల్లించవలసిన వారు మార్చి 31లోగా పన్ను చెల్లించాలి. లేదా వివిధ పథకముల ద్వారా పన్ను మినహాయింపును పొందాలి.

# ఉద్యోగుల సంక్షేమ నిధి

## (Employees Welfare Fund)

జిఓ(పి)నం. 173 ఆర్థిక, తేది. 28.05.1980 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయబడినది. ఈ నిధికి మూడు విధములుగా డబ్బు సమకూరుతుంది. అవి 1) సభ్యుల చందా, 2) ప్రభుత్వ గ్రాంటు, 3) విరాళములు. ఈ నిధిపై వడ్డీ నుండి ఉద్యోగుల సంక్షేమ కార్యములకు సహాయము మరియు అప్పులు ఇవ్వబడతాయి.

**సభ్యులు :** 01.04.1979న లేక ఆ తదుపరి ప్రభుత్వ, స్థానిక, ఎయిడెడ్, సంస్థలలోనియమించబడిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇందులో సభ్యులు. 'అత్యవసర ఉద్యోగులు' తప్ప మిగిలిన తాత్కాలిక, రెగ్యులర్, శాశ్వత ఉద్యోగులందరు తప్పనిసరి సభ్యులగుదురు.

**సభ్యత్వం :** 1979 మార్చిలో చెల్లించబడినవారు రూ. 25/-ల ఇంటెరిమ్ రిలీఫ్ ప్రారంభ చందాగా వసూలు చేయబడినది. 01.07.1979 నుండి నియమించబడినవారు రూ. 25/-ల ప్రారంభ చందాను ఐదు సమాన వాయిదాలలో చెల్లించి వుండాలి. 01.04.1992 తదుపరి నియమించబడిన వారు ప్రారంభ చందాగా రూ. 50/-లు చెల్లించాలి. అది వారి మొదటి జీతము నుండి మినహాయించబడుతుంది.

ప్రతి సంవత్సరం మార్చినెల జీతము నుండి వార్షిక చందా రికవరీ చేయబడుతుంది. మొదట రూ. 5/-లుగా నున్న వార్షిక చందా 1992 మార్చి నుండి రూ. 10/-లుగా పెంచబడినది. 01.03.2006 నుండి రూ. 20/-గా పెంచబడినది.

**నిధి నిర్వహణ-కమిటీలు :** ఈ నిధిని నిర్వహించుటకు రాష్ట్ర స్థాయిలో చీఫ్ సెక్రటరీ చైర్మన్‌గా, ఆర్థికశాఖ జాయింట్ సెక్రటరీ మెంబర్ సెక్రటరీ-కం-ట్రెజరర్‌గా ఒక కమిటీ వుంటుంది. అట్లే జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా ట్రెజరీ అధికారి మెంబర్ సెక్రటరీ-కం-ట్రెజరర్‌గా ఒక కమిటీ వుంటుంది. జంట నగరాలకు జిఏడి డిపార్ట్‌మెంట్ సెక్రటరీ అధ్యక్షుడుగాను, ట్రెజరీస్ & అక్కౌంట్స్ డెప్యూటీ డైరెక్టరు మెంబర్ సెక్రటరీ-కం-ట్రెజరర్‌గా ప్రత్యేక కమిటీ వుంటుంది. ప్రభుత్వ గుర్తింపు గల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్నీ కమిటీలలో సభ్యులుగా వుంటాయి. జిల్లా / జంటనగరాల కమిటీలు రాష్ట్ర కమిటీ తమకు కేటాయించిన మొత్తముల నుండి అప్పులు, గ్రాంటులు మంజూరు చేస్తాయి.

**అప్పులు :** వివాహములు, పిల్లల చదువులు, వైద్య ఖర్చుల నిమిత్తం సభ్యులకు ఈ నిధి నుండి అప్పు ఇవ్వబడుతుంది. సాధారణ వడ్డీతో కలిపి దానిని 5 సం॥లలో తిరిగి చెల్లించాలి. వైద్య ఖర్చులకై రూ. 50వేల వరకు, పిల్లల విదేశీ చదువులకై రూ. 25 వేల వరకు అప్పు మంజూరు చేయబడుతుంది.

**ఆర్థిక సహాయము :** వైద్య ఖర్చులు, పిల్లల చదువులు, ఆచార సంబంధమైన కార్యములకు రూ. 1000/-ల వరకు ఉచిత ఆర్థిక సహాయము ఇవ్వబడుతుంది.

నిమ్సు (హైదరాబాద్), స్విమ్స్ (తిరుపతి)లలో ఆపరేషన్ చేయించుకొన్న వారికి పూర్తిగాను, ఇతర వైద్య శాలలలో ఆపరేషన్ చేయించుకొన్న వారికి రూ. 10,000/-లకు మించకుండా అప్పు ఇస్తారు. రీయింబర్సుమెంట్ అర్హతలగలవారికి రీయింబర్స్‌మెంట్ పోను అదనపు మొత్తానికి రూ. 10,000/- మించకుండా అప్పు ఇస్తారు.

గృహ నిర్మాణము, కొనుగోలు లేక మరమ్మత్తుల నిమిత్తము ఈ నిధి నుండి అప్పుగాని, సహాయముగాని లభించదు.

**దరఖాస్తు :** అప్పుకై లేక ఆర్థిక సహాయమునకై దరఖాస్తును నిర్ణీత ఫారంలో రాష్ట్ర కమిటీ యొక్క మెంబర్ సెక్రటరీ - కం-ట్రెజరర్ మరియు ఆర్థికశాఖ అడిషనల్ సెక్రటరీ గారికి సంబంధిత అధికారుల ద్వారా పంపుకోవాలి. దరఖాస్తు ఫారములు జిల్లా ట్రెజరీ ఆఫీసులలో లభిస్తాయి.

# ఉపాధ్యాయ సంక్షేమ నిధి

## (TEACHERS' WELFARE FUND)

నేషనల్ ఫౌండేషన్ ఫర్ టీచర్స్ వెల్ఫేర్ వారు ప్రతి సంవత్సరం సర్వీసులో వున్న మరియు రిటైరైన ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం చేస్తారు. దీనికి సంబంధించిన దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా ప్రకటించిన తేదీలోపల పంపుకొనాలి. సాధారణంగా జూన్ చివరిలోగా దరఖాస్తులు డిఇఓగార్కి పంపాలి.

### దరఖాస్తు చేయదగిన ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు

1) ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు 2) 21.10.1974కు పూర్వం ప్రైవేటేతర పాఠశాలల్లో పనిచేస్తూ చనిపోయిన వారిపై ఆధారపడినవారు, 3) 03.07.1980కి పూర్వం ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తూ చనిపోయిన వారిపై ఆధారపడినవారు, 4) 01.04.1973కు పూర్వం రిటైరైన వారు. (కాలేజీ టీచర్లకు సైతం దాదాపు పై నిబంధనలు వర్తిస్తాయి).

### ద్రవ్య సహాయం ఈ క్రింది కారణాలపై మంజూరు చేస్తారు

1) ఉపాధ్యాయులు, లేదా వారిపై ఆధారపడిన వారు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులయినప్పుడు, 2) కుమార్తెల వివాహ ఖర్చుల నిమిత్తం, 3) అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు, 4) వరదలలో తీవ్రమైన నష్టాలకు గురయినప్పుడు, 5) ఇంటర్మీడియేట్ కంటే పై స్థాయి విద్యను పిల్లలు చదువుతున్నప్పుడు ఖర్చుల నిమిత్తం.

### దరఖాస్తు చేయు విధానం - షరతులు

1. పైన పేర్కొన్న మొదటి నాలుగు కారణములపై దరఖాస్తులను డూప్లికేట్‌లో డిఇఓ గార్కి పంపాలి.
2. వైద్య సహాయం నిమిత్తం దరఖాస్తు చేసేవారు తమ వ్యాధి స్వభావాన్ని విస్పష్టంగా తెలిసేలా ఎంబిబిఎస్‌కు తక్కువగాని అర్హతగల డాక్టరు నుండి పొందిన సర్టిఫికెటు జతపరచాలి.
3. దరఖాస్తు దారునిపై ఆధారపడిన వారి పిల్లల వయస్సు, ఆదాయ వివరాలు తెలియజేయాలి.
4. దరఖాస్తు దారుని భార్య / భర్త / పిల్లల వయస్సు, ఆదాయ వివరాలు తెలియజేయాలి.
5. తమ పిల్లలు ఇంటర్మీడియేట్‌కు పైబడిన విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు మాత్రమే ఈ సహాయం లభిస్తుంది. దీనికై అప్లయి చేసేవారు కోర్సు, కాలపరిమితి తదితర వివరాలు తెలపాలి. స్కాలర్‌షిప్పులు పొందుతున్న పక్షంలో ఈ కారణంపై దరఖాస్తు చేయరాదు.
6. కుమార్తెల వివాహం విషయంలో వారి వయస్సు, ఆదాయం, ఉద్యోగ వివరాలు విధిగా తెలపాలి.
7. ఉద్యోగంలో వున్నవారు తాము పనిచేసే పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా, రిటైరైన వారు తాము పనిచేసిన చివరి పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా దరఖాస్తు పంపాలి. చనిపోయిన వారి వారసులు సైతం ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయిని పనిచేసిన చివరి పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారానే పంపాలి.

### పిల్లల చదువు నిమిత్తం ఆర్థిక సహాయం

1. 4 సం॥లు (8 సెమిస్టర్లు) కల్గిన ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సు, మూడు సం॥లకు తక్కువ కాకుండా వుండే డిప్లమో కోర్సులకు, అల్లోపతి, హోమియోపతి, ఆయుర్వేద వైద్య విద్యలకు, పశు వైద్య కోర్సులకు, డిగ్రీ తరువాత చేసే 2 సం॥లు తక్కువ కాని మేనేజ్‌మెంటు కోర్సులకు, రెండు సం॥లు తక్కువగాని 'బి' ఫార్మసీ డిప్లమా కోర్సులకు ఇది వర్తిస్తుంది. ఆర్థిక సహాయం రూ. 15,000/-ల గరిష్ఠ పరిమితితో చేస్తారు.
2. ట్యూషన్ / లైబ్రరీ / లాబరేటరీ ఫీజులు అనుమతించబడతాయి.
3. విద్యార్థి ఒకే పర్యాయములో ఉత్తీర్ణత పొందవలెను. సప్లిమెంటరీలో ఉత్తీర్ణత పొందితే అర్హుడు కాదు. ఇతర స్కాలర్ షిప్పులు పొందే కాలములో అర్హులు కారు.
4. విద్యార్థి గత సంవత్సరం కోర్సులో జాయిన్ అయినా దరఖాస్తు చేసుకొనవచ్చును. కాని అరియర్స్ చెల్లించబడవు.
5. **దరఖాస్తుకు జతపరచవలసినవి :** 1) ఆప్లికేషన్ ఫారం (అనెగ్జర్-సి) (అ.ద. 18 పేజి 320లో కలదు), 2) ఉపాధ్యాయుడి సెల్ఫ్ డిక్లరేషన్, 3) జీతపు ధృవపత్రము, 4) ఒరిజినల్ ఫీజు రశీదులు (జిరాక్సులు అంగీకరించ బడవు), 5) తల్లి లేదా తండ్రి సంరక్షణలో ఉన్నట్లు ప్రిన్సిపాల్ / హెచ్ఎం చే ఇవ్వబడిన స్టడీ సర్టిఫికెట్ (ఇన్‌చార్జి సంతకములు అంగీకరించబడవు), 6) దరఖాస్తులను ఉపాధ్యాయులైతే ఎంఇఓ/హెచ్ఎం ద్వారా, ప్రధానోపాధ్యాయులైతే డివైఇఓ ద్వారా సెప్టెంబరు 30లోగా పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయాలకు పంపుకోవాలి.